క్లుప్తంగా

పీఆర్టీయూ అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకాశం



స్టేషన్‌ఘన్‌పూర్: హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన పీఆర్టీయూ ఎన్నికల్లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా మండలంలోని ఛాగల్లు జెడ్పీ ఎస్ఎస్ గణిత ఉపాధ్యాయుడు కొల్లూరి ప్రకాశం ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన ఘన్‌పూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. పదవితో తన బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. పీఆర్టీయూను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేలా శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈమేరకు పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గీరెడ్డి ప్రమోద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘుతో పాటు మండల కార్యవర్గానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రమేశ్..



జనగామ రూరల్: పట్టణంలోని ధర్మకంచ పాఠశాలలో పని చేస్తున్న మిర్యాల రమేశ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పింగలి మహిపాల్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం



రాంబాబు

పాలకుర్తి: మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన మోకాటి రాంబాబు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో–ఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియామకం పత్రాన్ని హైదరాబాద్‌లో మంగళవారం అందజేశారు. తనకు పదవి రావడానికి సహకరించిన వారికి రాంబాబు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఐద్వా జిల్లా కమిటీ ఎన్నిక



అహల్య, ఎండీ షభానా

జనగామ రూరల్: పట్టణంలోని విజయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఐద్వా జిల్లా మహాసభల్లో మంగళవారం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా ఇర్రి అహల్య, ప్రధాన కార్యదర్శిగా ఎండీ షభానా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా పందిళ్ల కళ్యాణి, మోకు భవానీ, సౌందర్య, ఉపాధ్యక్షురాలిగా పి.నిర్మల, సీహెచ్. శ్రీలత, కమిటీ సభ్యులుగా బి.అంజమ్మ, ఎర్ర అనిత, రాములమ్మ, రాపర్తి రజిత, జంద్యాల కావ్య, కర్రె మమత, రమాదేవి, రమ, పూలమ్మ, మంగమ్మ, ఎన్నికయ్యారు. ఈసందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. పార్లమెంట్ ప్రవేశపెట్టిన మహిళా బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సౌండ్స్, లైటింగ్ యూనియన్ కమిటీ..


తరిగొప్పుల: సౌండ్స్, లైటింగ్ యూనియన్ మండల అధ్యక్షుడిగా సభావట్ అల్పతి నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. నూతన కమిటీని మంగళవారం పలు గ్రామాల సౌండ్స్, లైటింగ్ యజమానుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా భూక్య శ్రీకాంత్, ప్ర ధాన కార్యదర్శిగా పుల్లూరి శివ, కార్యదర్శిగా రంజిత్ ఎన్నికయ్యారు. కమిటీ ఎన్నిక అనంతరం డీజే సౌండ్స్‌పై పోలీస్ శాఖ పెట్టిన ఆంక్షలను ఎత్తివేయాలని కోరుతూ స్థానిక ఎస్సై అయ్యాల శ్వేతకు వినతిపత్రం అందజేశారు.

ఈరవెన్ను యాదవ కుల పెద్ద గొల్లగా అశోక్..



పాలకుర్తి: మండలంలోని ఈరవెన్ను గ్రామ యాదవ సంఘం పెద్ద గొల్లగా తొడుసు అశోక్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో కమిటీ చారగొల్లగా జక్కుల శోభన్ బాబు ఎన్నికయ్యారు.

ఊరెళ్తున్నారా.. ఇల్లు జాగ్రత్త



రఘునాథపల్లి: బతుకమ్మ, దసరా ఉత్సవాల సందర్భంగా ఊర్లో కుటుంబాలు ఇంటి భద్రతపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడారు. పండుగలకు పలు కుటుంబాలు ఊరెళ్ల నున్న నేపథ్యంలో.. తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడే దొంగలు రెచ్చిపోయే ప్రమాదం ఉందన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించి అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారమివ్వాలని ఆయన కోరారు.

తెలుగు అస్తిత్వానికి ఆద్యుడు సోమనాథుడు

పాలకుర్తి టౌన్: సాహిత్యంలో తెలుగు భాషను తొలుత ప్రస్తావించి గుర్తింపు తెచ్చింది మహాకవి పాల్కురికి సోమనాథుడేనని ప్రముఖ కవి, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకుడు విశ్వనాథుల పుష్పగిరి అన్నారు. మండల కేంద్రంలో పాల్కురికి సోమనాథుడి స్మృతి వనాన్ని ఆయన మంగళవారం సందర్శించి మాట్లాడారు. దేవస్థాన సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సోమనాథ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, లెనిన్, గాంధారి శ్రీనివాస్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న దుర్గాదేవి



జనగామ: శ్రీ విల్లాస్ కాలనీలో పూజ చేస్తున్న భక్తులు



జనగామ: అన్నదానం ప్రారంభిస్తున్న పెద్ది వెంకటనారాయణగౌడ్



పెంబర్తిలో ప్రత్యేక అలంకరణలో..



సోమేశ్వరాలయంలో చండీదేవిగా..



స్టేషన్‌ఘన్‌పూర్: హోమం చేస్తున్న భక్తులు



బచ్చన్నపేట: అన్నదానం చేస్తున్న భక్తులు

జనగామ: జిల్లా కేంద్రంలోని శ్రీ విల్లాస్‌కాలనీలో శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. రాత్రి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, భక్తులు రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణగౌడ్, వేమెళ్ల సత్యనారాయణరెడ్డి, చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, కాశీనాథ్, విఠల్, నర్సింగారావు, వేమెళ్ల అభి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 27 వార్డు శ్రీ ఉప్పలమ్మ సహిత ఆంజనేయస్వామి దేవాలయంలో దుర్గాదేవి మహా చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవాలయ పూజారి వారణాసి పవన్ శర్మ, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, ఈవో చిన్నం వంశీకృష్ణ, ఓరిగంటి శ్రీనివాస్, శ్రీరాంరెడ్డి, దామోదర్, శోభ, అనంతరెడ్డి తదిరులు పాల్గొన్నారు. జనగామ మండలం పెంబర్తి దుర్గామాత దేవాలయం వద్ద కొలువు దీరిన అమ్మవారి మండపం వద్ద అన్నదానం, పూజా కార్యక్రమాలు జరిగాయి. ఇదిలా జనగామలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని పెద్ది వెంకటనారాయణ గౌడ్ ప్రారంభించారు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లితో పాటు మండలంలోని తాటికొండ గ్రామంలో కనకదుర్గా అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. శివునిపల్లిలోని బరోడా బ్యాంకు వద్ద శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ఆరవ రోజైన మంగళవారం అమ్మవారిని శాకంబరీగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు వినయ్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలలో భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా ఘన్‌పూర్‌లో శ్రీమాతాదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా పూజారి శేఖర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఘన్‌పూర్‌లో మెడ్‌ప్లస్ కాలనీ వద్ద పూజారి బ్రహ్మశ్రీ నర్సింగోజు బ్రహ్మచార్యులు, సిద్దోజు శ్రీనివాసచారి ఆధ్వర్యంలో భక్తులు విశేష పూజలు చేపట్టారు. తాటికొండలో కనకదుర్గా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీదేవిశరన్నవ రాత్రి ఉత్సవాల పూజలను పురోహితుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

కొలువుదీరనున్న కొత్త ఉపాధ్యాయులు



ఐడీ కార్డు, ఎంట్రీ పాస్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ రాము, పక్కన విభాగాల అధికారులు, సిబ్బంది

జనగామ: డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటి ఉపాధ్యాయులుగా అర్హత సాధించిన వారు నేడు (బుధవారం) సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లో నియామక పత్రాలు అందుకోనున్నారు.

పీఈటీలుగా బాల్యమిత్రులు



సోమనర్సయ్య, శ్రీధర్

జఫర్‌గఢ్: చిన్నప్పటి నుంచి ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్న ఇద్దరు స్నేహితులు పీఈటీలుగా కొలువులు సాధించారు. జఫర్‌గఢ్ మండలకేంద్రానికి చెందిన సముద్రాల సోమనర్సయ్య, శిరంశెట్టి శ్రీధర్ బాల్యం నుంచి ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారు. ఇంటర్‌లో కూడా ఒకే కళాశాలలో కలిసి చదువుకున్నారు. ఈ ఇరువురికి చిన్నప్పటి నుంచి క్రీడలపై మక్కువ ఉండడంతో భవిష్యత్‌లో క్రీడా మాస్టర్లుగా ఎదగాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు అనుగుణంగా సోమనర్సయ్య బీపీడీ, ఎంపీడీతో పాటు పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. కొన్నేళ్ల నుంచి వెటర్నరీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఒకవైపు ప్రైవేట్ ఉద్యోగం చేస్తూనే.. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఈక్రమంలో ప్రభుత్వం మైనార్టీ గురుకుల పాఠశాలలో పీఈటీల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షలో సోమనర్సయ్య పీఈటీగా ఉద్యోగం సాధించడంతో పాటు నియామకపత్రాన్ని కూడా తీసుకున్నాడు. కాగా.. శిరంశెట్టి శ్రీధర్ సైతం ఎంపీఈడీ కోర్సు పూర్తి చేసి పీహెచ్‌డీ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో క్రీడా అధ్యాపకుడిగా పని చేస్తున్న శ్రీధర్ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన వ్యాయామ ఉపాధ్యాయ ఫలితాల్లో పీఈటీగా ఉద్యోగం సాధించారు. ఇద్దరు చిన్ననాటి స్నేహితులు ఒకే రకమైన కొలువులు సాధించి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుండడంతో స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాలో కొత్తగా చేరబోయే ఉపాధ్యాయులు

కేటగిరి	సంఖ్య
లాంగ్వేజ్ పండిట్ హిందీ	06
లాంగ్వేజ్ పండిట్ తెలుగు	12
పీఈటీ	07
బయాలజీ సైన్స్	06
ఇంగ్లిష్	06
హిందీ	02
గణితం	07
ఎస్‌ఏ–పీడీ	01
ఫిజికల్ సైన్స్	03
సోషల్	16
ఎస్‌ఏ తెలుగు	04
ఎస్‌ఏ స్పెషల్ ఎడ్యుకేషన్	03
ఎస్జీటీ	115
ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్	08

ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



నర్మెట: మాట్లాడుతున్న కనకారెడ్డి

నర్మెట: రైతులు పండించిన పత్తి, మొక్కజొన్న, వరిధాన్యాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సీనియర్ నాయకుడు పండుగ రాజారాం అధ్యక్షతన మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరుగాలం రైతులు శ్రమించి పండించిన పంటలను దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ మోసం చేస్తున్నారని గిట్టు బాటు ధర లేక రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తిని, ఐకేపీ, మార్క్‌ఫెడ్‌ల ద్వారా ధాన్యం, మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ టౌన్ కార్యదర్శిగా బండి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ప్రజ్ఞాపురం నర్సింహులు, కొన్నె రవిందర్, బండి కరుణాకర్, సంగి గట్టయ్య, ప్రజ్ఞాపురం సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

రఘునాథపల్లి: పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ పిలుపునిచ్చారు. మండలంలోని గోవర్ధనగిరిలో సీపీఎం సీనియర్ నాయకుడు గొడుగు గోనయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన గ్రామశాఖ కార్యదర్శిగా కండ్లకోల శివకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి హామీలు అమలు చేయాలని పార్టీ నాయకులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బడికె అశోక్, కుమ్మెర సుద, అమనగంటి రేణుక, ఇల్లందుల స్వప్న, నర్సమ్మ, మహేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

స్టేషన్‌ఘన్‌పూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేశ్ అన్నారు. మండలంలోని శివునిపల్లిలో మంగళవారం నిర్వహించిన సీపీఎం గ్రామస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం శివునిపల్లి గ్రామశాఖ కార్యదర్శిగా భూశెట్టి రాంబాబును నియమించారు. సమావేశంలో మాజీ వార్డు సభ్యుడు గుర్రం వెంకటనర్సు, కొడెపాక యాకయ్య, అమరాజు బాబు, సతీష్, రాంబాబు, భగత్, రాజు,. కుమార్, ఎల్లయ్య పాల్గొన్నారు.

అసైన్డ్ భూమిలోంచి యథేచ్ఛగా మట్టి తరలింపు

● రెండు పొక్లెయినర్లు, నాలుగు ట్రాక్టర్లు సీజ్



పాలకుర్తి టౌన్: అసైన్డ్ భూమిలోంచి యథేచ్ఛగా మట్టిని తరలించడంతో మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్ ఆదేశాలతో ఆర్ఐ రాకేష్ మట్టి తవ్వకాలను అడ్డుకుని రెండు పొక్లెయినర్లతో పాటు నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడారు. మండలంలోని మల్లంపల్లి శివారులోని ఎర్రబోడు నుండి మల్లంపల్లి కమ్మాలకుంట తండా మధ్యలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ కోసం అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తుల సమాచారంతో మట్టి తవ్వకాల ప్రదేశంలో రెండు పొక్లెయినర్లలతో పాటు 20 ట్రాక్టర్లు ఉన్నాయని, అందులో నాలుగు ట్రాక్టర్లు మట్టి లోడ్‌తో ఉన్నాయని తెలిపారు. మైనింగ్, రెవెన్యూ శాఖ అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలి

లింగాలఘణపురం: పండుగ సమయంలో సామాన్యులకు ఇబ్బందులకు గురి చేసే విధంగా నిత్యావసర వస్తువుల ధరలు పెంచారని, వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని నెల్లుట్లలో సీపీఐ ముఖ్యనాయకుల సమావేశం మండల కార్యదర్శి రావుల సదానందం అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉప్పు, పప్పులు, పసుపు, ఉల్లిగడ్డ, నూనె ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వెంటనే తగ్గించకుంటే సీపీఐ ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందే దిశగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, ఎలయ్య, యాదయ్య, సిద్దయ్య, పరశురాములు, వీరస్వామి, చంద్రశేఖర్, యాదగిరి, రవి, కుమార్, శ్రీనివాసు, అంజనేయులు, సుధాకర్ పాల్గొన్నారు.

గీత కార్మికులకు రక్షణ కవచం సేఫ్టీ కిట్



రక్షణ కిట్ల వినియోగంపై శిక్షణ ఇస్తున్న శిక్షకులు

రఘునాథపల్లి: తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదాల బారిన పడకుండా ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం ద్వారా అందించే సేఫ్టీ మోకులు గీత కార్మికులకు రక్షణ కవచంలా ఉంటాయని జిల్లా శిక్షణ కోఆర్డినేటర్ బాల్నె వెంకటమల్లయ్యగౌడ్, జిల్లా బీసీ వెల్ఫేర్ జూనియర్ అసిస్టెంట్ దినేశ్ అన్నారు. మండలంలోని బానాజీపేటలో కోమల్ల, గబ్బెట, కంచనపల్లి, కన్నాయపల్లి, ఇబ్రహీంపూర్, ఫతేషాపూర్, శ్రీమన్నారాయణపురం, ఎల్లారెడ్డిగూడెం, కోడూర్ గ్రామాలకు చెందిన గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లపై శిక్షకులు కుర్ర ఉప్పలయ్య, గూడ రవీందర్, కనికటి రాజయ్య, పోతుల అంజయ్యలు మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బుర్ర లక్ష్మీనారాయణ, బాల్నె రాజయ్య, కుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు



జనగామ: బతుకమ్మ ఆడుతున్న మహిళా కాంగ్రెస్ నాయకులు



లింగాలఘణపురం: సంబురాల్లో డీఎంహెచ్ఓ రవీందర్, డాక్టర్ రవితేజ తదితరులు

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం డాక్టర్లు, వైద్య సిబ్బంది బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది, ఆశ వర్కర్లు బతుకమ్మ ఆటతో అలరించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రవీందర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, పీహెచ్ఎన్ రమాదేవి, స్థానిక వైద్యాధికారి రవితేజ, భాస్కర్, రాధిక, మానస, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకయని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్, ఘన్‌పూర్ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంధ్యారాణి అన్నారు. ఘన్‌పూర్ యూపీహెచ్‌సీ ఆవరణలో వైద్యులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మండల వైద్యాధికారి కమల్‌హాసన్ అనుమతులతో మహిళా ఉద్యోగులు ఆస్పత్రి ఆవరణలో బతుకమ్మలతో ఉత్సాహంగా ఆడి పాడారు. కార్యక్రమంలో సీహెచ్ఓ రామ్‌కిషన్, విష్ణువర్ధన్‌రెడ్డి, పాండారి పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

జనగామ: పట్టణలోని బతుకమ్మ కుంటలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కో ఆర్డినేటర్ నీలం పద్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పెద్ద బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరకిష్టస్వామి, జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య శ్రీరెడ్డి, మండల అధ్యక్షురాలు కాము ని జయ, పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, మంత్రి సుమలత, ల క్ష్మి, జక్కుల రేణుక, శ్రీలత, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చిల్పూరు: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ కాలనీలో మట్టి రోడ్డుతో ప్రజలు ఇబ్బంది పడుతుండగా, విషయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. నాయకులు కోల రమేశ్, గాదె రాజు, కలకోల్ల రజనీకుమార్, నలిమెల రజిత, దుర్గయ్య, యాదగిరి, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకుని గ్రామపంచాయతీ సిబ్బందికి మాజీ సర్పంచ్ గాదెపాక అనిత సుధాకర్‌బాబు దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. అనవాయతీ ప్రకారం సిబ్బందికి సొంత ఖర్చులతో దుస్తులు అందజేసినట్లు చెప్పారు.

పరామర్శ

పాలకుర్తి టౌన్/పాలకుర్తి/దేవరుప్పుల: ప్రమదంలో గాయపడి చికిత్స పొంది హైదరాబాద్‌లో తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ని మంగళవారం డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, డాక్టర్ భూక్య మురళినాయక్, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత సపంత్ తదితరులు పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఝాన్సీరెడ్డిని పరామర్శించిన వారిలో జాటోత్ నెహ్రూనాయక్, రాజేష్,మాదసు హరీష్‌గౌడ్, మొలుగూరి యాకయ్య, తోటకూర శ్రీనివాస్, కత్తుల నరేశ్, పాండు కృష్ణ, నాగరాజు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు..

కొడకండ్ల/దేవరుప్పుల: మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన ఎంఆర్పీఎస్ నాయకుడు దొపాటి కొమురమల్లు గుండెపోటుతో మృతి చెందాడు. కాగా, మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధిత కుటుంటసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లెలో అనారోగ్యంతో మృతి చెందిన నాగంపెల్లి లిఖిత కుటుంబంతోపాటు కోలుకొండలో అనారోగ్యానికి గురైన బీఆర్ఎస్ నాయకురాలు కోతి పద్మను దయాకర్‌రావు పరామర్శించారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం

చిల్పూరు: రాజవరం గ్రామానికి చెందిన ఎడ్ల పోషమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు ఇమ్మానియేల్ రాజు మంగళవారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

రేపు బతుకమ్మ పోటీలు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 10న సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ పోటీలను నిర్వహించనున్నట్లు క్లబ్ కన్వీనర్ పెసరు సారయ్య తెలిపారు. డివిజన్ కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ వివరాలు తెలిపారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఘన్‌పూర్ పెద్ద చెరువు కట్ట హనుమాన్ గుడి వద్ద జరిగే బతుకమ్మ వేడుకల్లో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటు హక్కు కల్పించాలి

పాలకుర్తి టౌన్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ పీఆర్టీయూ రాష్ట్ర కమిటీలో పాలకుర్తి మండలాలని ప్రాధాన్యత దక్కిందని తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

చిల్పూరు: ట్రాలీ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సిరిపిరం నవీన్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండ గ్రామానికి చెందిన మేకల సారయ్య ట్రాలీ ఆటోలో రూ.13వేల విలువైన 5 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని తీసుకెళ్తుండగా చిల్పూరు మండలం చిన్నపెండ్యాల సమీపంలోని జాతీయ రహదారిపై పట్టుకున్నట్లు చెప్పారు. ఆటోను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి సారయ్యపై కేసునమోదు చేసి బియ్యాన్ని తహసీల్దార్‌కు అప్పగించినట్లు తెలిపారు.

డీజే సౌండ్స్‌పై నిషేధం ఎత్తివేయాలి

పాలకుర్తి టౌన్: డీజే సౌండ్లపై రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని డీజే సౌండ్స్ మండల అధ్యక్షుడు సజ్జు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు చెందిన డీజే నిర్వాహకులు ర్యాలీ నిర్వహించారు. వెలమకంటి సతీష్, బొందుగుల విజయ్, కమ్మగాని సతీష్, దండిగా అనిల్,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైన్ షాపును తొలగించాలని వినతి

జనగామ రూరల్: ప్రమాదాలకు నిలయంగా మారుతున్న మండలంలోని పెంబర్తి నేషనల్ హైవేపై ఉన్న సాయి సంధ్య వైన్స్ షాపును అక్కడి నుంచి తొలగించాలని సీపీఎం పట్టణకార్యదర్శి జోగు ప్రకాశ్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.అనితకు వినతి పత్రం అందజేశారు. బూడి గోపి, చందు, శ్రీకాంత్, శ్రావన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అష్టదళ పాద పద్మారాధన పూజ

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిదిలో మంగళవారం భక్త జనసందోహం నడుమ ఆలయ అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ పొట్లపల్లి శ్రీధర్ రావు–కిరణ్మయి దంపతులు అష్టదళ పాద పద్మారాధన పూజ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జ్ ఈఓ మోహన్‌బాబు ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో 108 బంగారు పుష్పాలు, వెండి పాదపద్మంతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సంగోజు మోహన్–శంకర్‌లక్ష్మి, గుళ్లపల్లి శ్రీనివాస్–భవాని, రఘువీర్, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, వీరన్న, మల్లికార్జున్‌లు తదితరలు పాల్గొన్నారు.

నిరుపయోగంగా వసతిగృహం

● వినియోగంలోకి తేవాలంటున్న ప్రజలు



మల్కాపూర్‌లో నిరుపయోగంగా ఉన్న వసతి గృహం

చిల్పూరు: అన్ని వసతులు ఉన్నా నిరుపయోగంగా ఉంటోంది మల్కాపూర్‌లోని వసతి గృహం. భవనం శిథిలావస్థకు చేరుకోక ముందే ప్రజా అవసరాలకు వినియోగంలోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండలంలోని మల్కాపూర్ గ్రామంలో 22 ఏళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన అప్పటి సమితి ప్రసిడెంట్ రాజేశ్వర్‌రెడ్డి పేద విద్యార్థుల వసతి కోసం సొంత స్థలంలో విశాలమైన 11 గదులతో అన్ని సౌకర్యాలతో భవనాన్ని నిర్మించారు. గత ఐదేళ్లుగా భవనం నిరుపయోగంగా ఉంటోంది. ప్రజా అవసరాలకోసం గ్రామ పంచాయతీకి అప్పగించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు దృష్టి సారించాలి



కొత్త భవనాల నిర్మాణాలతో పాటు గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న భవనాలను ప్రజా అవసరాలకు వినియోగంలోకి తేవాలి. ఈ విషయంలో అధికారులు దృష్టి సారించాలి.

- అలుగు అశోక్

పంచాయతీకి అప్పగించాలి



వసతి గృహాన్ని జీపీకి అప్పగించాలి. అందులో గ్రంథాలయం, మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు క్రీడాకారులకు ఉపయోగంగా ఉంటుంది.

- పోలేపల్లి రంజిత్‌రెడ్డి

రైతాంగ సాయుధ పోరాట ప్రాంతాల సందర్శన



అమరవీరుల స్మారకస్తూపాల వద్ద వేణుగోపాల్ దంపతులు

దేవరుప్పుల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రాంతాలను సీనియర్ రచయిత, జర్నలిస్టు, ఆకాశవాణి పూర్వ సంచాలకుడు డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ బృందం మంగళవారం సందర్శించింది. మండలంలోని కడవెండి, ధర్మాపురం, బమ్మెర(పాలకుర్తి)లలో సందర్శించి తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, నల్లా నర్సింహులు, ఠాణునాయక్‌లకు తదితరులకు జోహార్లు అర్పించారు. అనంతరం పడమటితండా(డీ)లో నూరేళ్ల వయసు దాటిన నాటి దళసభ్యుడు జాటోత్ దర్యా నాయక్‌ను పరామర్శించి నాటి పోరాట విశేషాలను చర్చించారు. సందర్శనలో నాగసూరి హంసవర్ధిని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంపై పరిశోధనాత్మకులు, ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పన్నీరు రమేశ్, శివశంకర్, మండల ఎంఈఓ జి.కళావతి, పరుశురాములు, వెన్నెల, చరిత్ర, అమూల్య ఉన్నారు.